డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# పురోగామి జాతకము
# వర్షఫలం



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పుచ్చా శ్రీనివాసరావు

డాక్టర్ **బి.వి. రామన్** జ్యోతిష గ్రంథావళి

# పురోగామి జాతకము
# ( వర్షఫలము )
## VARSHAPAL

ఆంగ్ల మూలము

**డాక్టర్ బెంగుళూరు వెంకట రామన్**

తెలుగు అనువాదం

**పుచ్చా శ్రీనివాసరావు** ఎమ్.ఏ. జ్యోతిషం

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

**మోహన్ పబ్లికేషన్స్**

**కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా**

**రాజమహేంద్రవరం, 1. ఫోన్: 2462565**

వెల **రు.150-00**

**పురోగామి జాతకము (వర్షఫలము)**

**Varshapal**

ఆంగ్ల మూలం : డాక్టర్ **బి.వి. రామన్**

తెలుగు అనువాదం :

**పుచ్చా శ్రీనివాసరావు**

ఎమ్.ఏ.జ్యోతిషం

ప్రథమ ముద్రణ

ఆగష్టు, 2007

ప్రచురణ కర్తలు

ఋషి ప్రచురణలు

హనుమాన్‌పేట,

విజయవాడ – 520 003

**బి.వి.రామన్ గారి గ్రంథములు**

| | |
|---|---|
| జ్యోతిష విద్యారంభం | రూ. 50/- |
| గ్రహభావ బలములు | రూ. 50/- |
| కాలచక్రదశ | రూ. 50/- |
| అనుభవ ప్రశ్నాజ్యోతిషం | రూ. 50/- |
| జ్యోతిషశాస్త్రంలో -వాతావరణ భూకంపాలు | రూ. 50/- |
| భావార్థరత్నాకరం | రూ. 75/- |
| భారతీయజ్యోతిష సర్వస్వం | రూ. 75/- |
| అష్టకవర్గ పద్ధతిః | రూ. 75/- |
| పురోగామి జాతకం | రూ. 75/- |
| జ్యోతిష శాస్త్రంలో -సందేహాలు, సమాధానాలు | రూ. 75/- |
| ప్రశ్నతంత్ర | రూ. 75/- |
| ముహూర్తం | రూ. 75/- |
| విశిష్ట జాతకములు | రూ. 125/- |
| భారతీయఫలితజ్యోతిషం | రూ. 125/- |
| 300 ముఖ్యమైన యోగములు | రూ. 125/- |
| జాతకంపరిశీలించడంఎలా ? | రూ. 250/- |

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

**మోహన్ పబ్లికేషన్స్**

**కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా**

**రాజమహేంద్రవరం, 1. ఫోన్ : 2462565**

All rights reserved. No part of this Publication may be reproduced or transmitted in any from or by any means, electronic or mechanical including photocopying, recording, or any injuration storage and setrieval system, with permission in writting from the publisher.

# అనువాదకుని ముందుమాట

తాజకశాస్త్రము ఆధారంగా సంవత్సర ఫలితములను తెలుసుకునే విధానము గురించి సులువైన వివరణలతో అవసరమైన ఉదాహరణలతో **బి.వి.రామన్**గారి కలం నుండి ఇప్పటికి సుమారు 70సంవత్సరాలకు పూర్వం వెలువడిన పుస్తకం వర్షఫల్.

ఈ వర్షఫలము పూర్తిగా గణితముతో కూడుకున్నది కావడం ఫలిత అవధి ఒక సంవత్సరమే కావడంతో ఇది దక్షిణ భారతంలో ఎక్కువ ప్రచారములో లేకపోయినా ఉత్తర భారతంలో విరివిగా వర్షఫలమును ఉపయోగించి ఫలితములు చెప్పబడం జరుగుతోంది.

ఈనాడు కొన్ని విశ్వవిద్యాలయాలలో జ్యోతిష్యం బోధనాంశంగా ఉండడంతో ఇటీవల కాలంలో వర్షఫలముపై ఆసక్తి పెరగడం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ **డా॥బి.వి.రామన్** గారి కలం నుండి వెలువడిన **వర్షఫల్**ను అనువదించడం జరిగింది.

తగు ఉదాహరణలతో వివరణాత్మకంగా సాగుతుంది. అనువాదములో సరళమైన తెలుగును వాడడం జరిగింది.

ఈ పుస్తకంలో 12 అధ్యాయములలో వర్షఫలము నిర్ణయము చేసే విధానం నుండి ఫలితములు చెప్పే విధానము,తాజకయోగములు, సహమములు,దశలు,భావములను వివరించడం జరిగింది. 13 అధ్యాయము సారాంశము మొత్తం విషయాన్ని ఒక ఉదాహృత జాతకంతో వివరిస్తే 14వ అధ్యాయము కొన్ని అనుభవ ఉదాహరణలను ఇవ్వడంతో పాఠకులు స్వయంగా ఈ శాస్త్రమును అభ్యసించే అవకాశము ఉంటుంది.

డా.బి.వి.రామన్‌గారి రచనలన్నీ తెలుగు పాఠకులకు అందివ్వాలనే ఋషి ప్రచురణల అధినేత శ్రీ ఆకుల పవన్‌కుమార్‌గారి ఆసక్తి,గురుదేవుల ఆశీస్సులు ఈ అనువాదమునకు తోడ్పడ్డాయని సవినయంగా తెలియచేస్తూ..

సర్వజిత్, గురుపూర్ణిమ

**పుచ్చా శ్రీనివాసరావు**

**23-4-20, కాకరపర్తివారివీధి, సత్యన్నారాయణపురం,విజయవాడ. 11,సెల్. 89 777 65 444**

# మొదటి ముద్రణకు ముందుమాట

పురోగామి జాతకమును పరిశీలించే విధానమునకు సంబంధించి ఒక పుస్తకము వ్రాయాలనే ఆలోచన నామనస్సులోకి 1931లో ప్రవేశించింది. దీనికి నేను అత్యంత గౌరవించే మాతాతగారైన లేటు బి.సూర్యనారాయణరావుగారి ప్రోద్బలమనే ప్రధాన మైన కారణమనిచెప్పవచ్చును.ఆ తరువాత నేను తాజక శాస్త్ర గ్రంథకర్తలైన కేశవ,నీల కంఠదైవజ్ఞుల గ్రంథములను పరిశీలించడం,దానిని అనుసరించి నిర్మాణము చేసిన వర్షఫలము అనుభవములో అద్భుతమైన ఫలితమును కలిగించడం నాకు అత్యంత ఆశ్చర్యమును కలిగించినవి. స్వతసిద్ధమైన ఆసక్తితో నేను మరింత పరిశోధన చేయడంతో, తాజకపద్ధతిపై వివరణాత్మకమైన వ్యాఖ్యకు ప్రేరిపించినవి. తద్వార ఎవరైనా పురోగామి జాతకమును ఆధారముగా ఫలితములను తెలియచేసే ఖచ్చితమైన విధానమును తెలుసుకునే అవకాశమును కలిగించినది. ఈ వ్రాతప్రతిని అనుమతి కోసం ప్రొ.సూర్యనారాయణరావుగారి ముందుంచడం, అది వారి అభినందనకు పూర్తిగానోచుకోవడం జరిగింది. ఈపద్ధతిని అనుసరించి నేను అనేకమంది పురోగామి జాతకముల ఆధారముగా అనుభవములో సంతృప్తి కరమైన ఫలితములను ఇవ్వగల గడం, వర్షదశల విషయమై పరిశీలిస్తే అనేక సందర్భాలలో ఈ దశలు అనేకమంది ఖచ్చితంగా ఫలితములలో నిరూపణ అయ్యింది.

నేను చెప్పదలుచుకున్న ప్రత్యేకమైన విషయము, పురోగామి జాతకములను విచారణ చేసేప్పుడు జన్మకుండలితో సమన్వయ పరచకుండా పరిశీలించిన అవి పూర్తిగాసత్యదూరముగా ఉండగలవని తెలియచేస్తున్నాను.ఈ కారణము చేత పురో గామి కుండలితోపాటు జన్మకుండలిని వేరువేరుగా కాకుండా రెండింటిని సమన్వయ పరిచి పరిశీలించవలసి ఉంటుంది. నాపరిశోధనాక్రమంలో అనేకమంది పండితులతో చర్చించడం వారిలో కొందరు 30సంవత్సరముల వయస్సు నిండిన వారికి మాత్రమే తాజక పద్ధతిని అనుసరించి ఫలితములు తెలియచేయవలెనని చెప్పడం జరిగింది.ఈ పద్ధతిలో పరిశోధనచేసి ఇది సత్యదూరమని గ్రహించడం జరిగింది.తాజక పద్ధతిలో ఏ వయస్సువారికైన పురోగామి జాతకము నిర్మాణము చేసి ఫలితములు తెలియవచ్చుని గ్రంథకర్తగా నేను హామినుస్తూ ఈ విషయములో ప్రొ.సూర్యనారాయణ రావుగారు ఏకీభవించడం జరిగిందని తెలియచేస్తున్నాను. ఈ రచనను పరిశీలించిన పాఠకులు వర్షఫలముల ఆధారముగా తమ అనుభవములను నాకు తెలియచేయగలరు.

ఈనాటితరము జువాలజీ,బోటనీలవలె జ్యోతిశ్శాస్త్రము సమగ్రమైన శాస్త్రముగా గ్రహించడంతో ఈ జ్యోతిశ్శాస్త్ర గ్రంథముల ముద్రణ ఆవశ్యకత పెరగడం కారణంగా ప్రప్రథమముగా ఆంగ్లభాషలో సరియైన ఉదాహరణతో ఇవ్వబడిన ఈ వివరణాత్మకమైన రచన విద్యావంతులైన పాఠకులకు మెప్పు పొందగలదని ఆశిస్తున్నాను.రాబోయే పుటలలో తాజక పద్ధతిలో వివరించిన అనేక అంశములలో ఈగ్రంథకర్త తనఅభిప్రాయములను తెలియచేయడం జరిగింది. ఈ రచనలో ఏవైనాలోపములుంటే వాటిని యదేచ్ఛగా నా దృష్టికి తీసుకువస్తారని అర్థిస్తు. అదే విధంగా తమఅభిప్రాయములను తెలియచేసిన అవితదుపరి ముద్రణలలో సరిచేసు కుంటానని తెలియచేస్తున్నాను.

బెంగుళూరు — బి.వి.రామన్

21-6-1938

# విషయసూచిక

**అనువాదకుని మనవి**
**మొదటి ముద్రణకు ముందుమాట**
**అధ్యాయము 1 – పరిచయం** 9
1. భారతీయ జ్యోతిష్యం 9
2. పరాశర పద్ధతి 9
3. జైమిని పద్ధతి 9
4. తాజక పద్ధతి 9
5. నీలకంఠ మరియు కేశవదైవజ్ఞుడు 9
6. విభేదాలు 9
7. ప్రామాణిక జాతం 10
**అధ్యాయము 2 – వర్షకుండలి నిర్మాణము చేసే విధానము** 11
8. వార్షిక లేదా పురోగామి జాతకం 11
9. పద్ధతి అ 11
10. తాజక పద్ధతిలో వివిధ సంవత్సరాలకు ధృవకాలు 12
11. పురోగామి జాతకము ప్రారంభమయ్యే రోజు & సమయం 12
12. పద్ధతి ఆ 13
13. ఆధునిక పద్ధతిలో చెప్పబడిన సంవత్సర ధృవకములు 13
14. గణించే విధానము 14
15. పురోగామి జాతకములు తయారుచేసే ప్రాంతము 14
16. ఒక వివరణ 15
**అధ్యాయము 3 – గ్రహసంబంధాలు,దృష్టి బలము** 16
17. గ్రహసంబంధములు 16
18. దృష్టులు 16
19. బలములు 17
20. రెండు రకముల బలములు 17
21. ద్వాదశవర్గములు 17
22. రాశి 17
23. హోర 18
24. ద్రేక్కాణము 18
25. పదాంశ 18
26. పంచాంశ 18
27. షష్ఠాంశ 18
28. సప్తమాంశ 18
29. అష్టమాంశ 18
30. నవాంశ 18
31. దశాంశ 19
32. ఏకాదశాంశ 19
33. ద్వాదశాంశ 19

34. గ్రహములు మరియు వర్గులు 19
35. శుభాశుభవర్గులు 19
36. ద్వాదశవర్గీయబలము 19
37. పంచవర్గీయబలము 21
38. క్షేత్రబలము 21
39. ఉచ్చాబలము 22
40. ఉచ్చా వర్గులు 22
41. హద్దా 24
42. హద్దాబల సాధన 24
43. ద్రేక్కాణ బలము 25
44. నవాంశబలము 25
45. పంచవర్గీయబలముల మొత్తం 25
46. సాధరణ పరిశీలన 26
**అధ్యాయము 4 – వర్షాధిపతి** 27
47. వర్షేశ్వరుడు 27
48. వర్షాధిపతిగా అర్హతకలిగిన గ్రహముల 27
49. పురోగామి కుండలిలో రవి/చంద్రుదున్న రాశ్యాధిపతి 27
50. ముంథాధిపతి 27
51. త్రైరాశ్యాధిపతి 27
52. వర్షాధిపతి నిర్ణయం 28
**అధ్యాయము 5 – దశ మరియు భుక్తులు** 29
53. వర్షదశ 29
54. వర్షదశను సాధించే విధానము 29
55. భుక్తి సాధన 30
56. గమనించవలసిన విశేషాలు 30
**అధ్యాయము 6 – ముంథ** 31
57. ముంథకు వివరణ 31
58. ముంథా ఫలితములు 31
59. ముంథ మరియు గ్రహములు 32
**అధ్యాయము 7 – యోగములు** 34
60. వివరణ 34
61. షోడశయోగములు 34
62. ఇక్కవాలయోగము 34
63. ఇందువారయోగము 34
64. ఇత్థశాలయోగము 34
65. ఈసరాఫయోగము 36
66. నక్తయోగము 36
67. యమయాయోగము 36
68. మనహూయోగము 37

69. కంబూలయోగము 37
70. గైరికంబూలయోగము 38
71. ఖల్లాసరయోగము 38
72. రద్దయోగము 38
73. దుప్ఫారికుత్థయోగము 38
74. దుత్తోటయోగము 39
75. తంబీరయోగము 39
76. కుత్థయోగము 39
77. దురఫాయోగము 39
**అధ్యాయము 8 – సహమములు** 40
78. సహమమంటే ఏమిటి? 40
79. సహమముల ఫలితములు 44
80. ఫలితములు ఏర్పడే సమయము 45
81. ఒక సలహా 46
**అధ్యాయము 9 – ఫలిత విచారణలో సూచనలు** 47
82. సాధరణ సూచనలు 47
83. తీసుకోవలసిన జాగ్రర్తలు 47
84. ఫలితవిచారణలో గుర్తుంచుకోదగినవి 47
85. ఫలితవిచారణలో జాగ్రర్తలు 48
86. మరికొన్ని గమనించవలసిన విశేషాలు 48
**అధ్యాయము 10 – వర్షేశ్వరుని ఫలితములు** 51
87. సాధరణ పరిశీలన 51
88. వర్షాధిపతిగా రవి 51
89. వర్షాధిపతిగా చంద్రుడు 51
90. వర్షాధిపతిగా కుజుడు 52
91. వర్షాధిపతిగా బుధుడు 52
92. వర్షాధిపతిగా గురుడు 53
93. వర్షాధిపతిగా శుక్రుడు 54
94. వర్షాధిపతిగా శని 55
**అధ్యాయము 11 – భావఫలితములు** 56
95. సాధరణ పరిశీలన 56
96. మొదటి భావము 56
97. ప్రత్యేక కలయికలు 56
98. మొదటి స్థానములోని గ్రహములు 57
99. రెండవ స్థానము 57
100. ప్రత్యేకమైన కలయికలు 58
101. మూడవ స్థానము 59
102. ప్రత్యేకమైన కలయికలు 59
103. మూడవస్థానములోని గ్రహములు 60

104. చతుర్ధ స్థానము 60
105. ప్రత్యేకమైన కలయికలు 60
106. చతుర్ధ స్థానములోని గ్రహములు 61
107. పంచమ స్థానము 61
108. ప్రత్యేకమైన కలయికలు 61
109. పంచమ స్థానములోని గ్రహములు 62
110. షష్ఠ స్థానము 62
111. ప్రత్యేకమైన కలయికలు 62
112. షష్ఠస్థానములోని గ్రహములు 63
113. సప్తమ స్థానము 64
114. ప్రత్యేకమైన కలయికలు 64
115. సప్తమస్థానములోని గ్రహములు 65
116. అష్టమ స్థానము 65
117. ప్రత్యేకమైన కలయికలు 65
118. అష్టమ స్థానములోని గ్రహములు 67
119. నవమ స్థానము 67
120. ప్రత్యేకమైన కలయికలు 67
121. నవమస్థానములోని గ్రహములు 68
122. దశమ స్థానము 68
123. ప్రత్యేకమైన కలయికలు 69
124. దశమస్థానములోని గ్రహములు 70
125. ఏకాదశ స్థానము 70
126. ప్రత్యేకమైన కలయికలు 70
127. ఏకాదశ స్థానములోని గ్రహములు 71
128. ద్వాదశ స్థానము 71
129. ప్రత్యేకమైన కలయికలు 71
130. ద్వాదశస్థానములోని గ్రహములు 72
**అధ్యాయము 12 – దశాఫలితములు** 73
131. లగ్నదశ 73
132. రవిదశ 73
133. చంద్రదశ 73
134. కుజదశ 74
135. బుధదశ 74
136. గురుదశ 74
137. శుక్రదశ 74
138. శనిదశ 75
**అధ్యాయము 13 – సారాంశము** 75
**అధ్యాయము 14 – కొన్ని ఉదాహరణలు** 80
**అనుబంధము 1** 87
**అనుబంధము– ద్వాదశ వర్గీయపట్టికలు** 88

శ్రీ మహాగణాధిపతయే నమః

# అధ్యాయం-1

# పరిచయం

**1. భారతీయ జ్యోతిష్యం.**-భారతీయ జ్యోతిష్యశాస్త్రం స్థూలంగా మూడు మతములు లేదా పద్ధతులుగా విభజించబడింది. అవి పరాశర,జైమిని మరియు తాజక పద్ధతులు.

**2. పరాశర పద్ధతి**-ఈనాటి జ్యోతిష్యగ్రంథాలన్ని పరాశరుని పద్ధతిని అనుసరించినవే. ఇందులోని ఫలితములను వివరించే విధానము స్పష్టముగా ఉన్నత మైనదిగా ఉండడంతో అందరికి ఆమోదయోగ్యం అవ్వడము, విఖ్యాత పండితులైన వరాహమిహిర,వెంకటేశ, కళ్యాణవర్మ ఈ పద్ధతిని అనుసరించి వ్యాఖ్యానాలు చేయడంతో ఈ పద్ధతి ఇతరులకు మార్గదర్శకులు అవ్వడం జరిగింది.

**3. జైమిని పద్ధతి**-అనేక కోణాలలో పరాశరుని మతముతో విభేదించడం జరిగింది. ఉదాహరణకు దశాగణనలో దశాఫలితములను విచారణ చేయడంలో ఆయుర్ధాయ సాధనలో మొ.నవి. అయినప్పటికి ఆశ్చర్యకరంగా దురావగాహమైన తాత్వికమైన సూత్రములుగా తన మతమును ప్రతిపాదించిన జైమినీ సిద్ధాంతము భారతదేశంలో ప్రముఖంగా ప్రచారములో లేకపోవడంతో పరాశర పద్ధతికి మారుగానే పరిగణింపబడింది.జైమిని సూత్రములను పరిశీలించాలనుకునేవారు ఆధునిక వరాహమిహిరునిగా పేరుగాంచిన లేటు ప్రొ.బి.సూర్యనారాయణరావుగారు అవిరామ మయిన కృషినిచేసి జైమినీసూత్రములకు వ్రాసిన ఆంగ్ల వ్యాఖ్యానము పరిశీలించ గలరు.

**4. తాజక పద్ధతి**-వర్తమానములో మనము పరిశీలిస్తున్నది ఆధునికమైనదిగా పరిగణింపబడి అభివృద్ధి చెందినది. అయితే ఆధునికమైనది అనే మన మాటతో పాశ్చాత్యులు విభేదించడం జరుగుతోంది. భారతీయ జ్యోతిష్యులందరికి క్రీస్తు పూర్వం కొన్ని శతాబ్దాలనుండే పురోగామి జాతకము సుపరిచితమే.అయితే క్రీ.పూ.500 నుండే భారతీయులకు తెలుసుననేది అనేక మంది పండితుల ఊహ.

**5.నీలకంఠ మరియు కేశవదైవజ్ఞులు**-తాజక పద్ధతికి సంబంధించి అనేక మంది వ్యాఖ్యానకర్తలు ఉన్నప్పటికి వీరిలో విఖ్యాతి చెందినవారు నీలకంఠ మరియు కేశవ దైవజ్ఞులు. పరాశరుని మతము నుండి వచ్చి తమదైన పద్ధతిలో తాజకపద్ధతిపై ప్రామాణిక గ్రంథములను వెలువరించినారు.

**6. విభేదాలు**-పైన తెలియచేసిన ఇద్దరు గ్రంథకర్తలు అనేక విషయాలలో ఒకరితో ఒకరువిభేదించడం జరిగింది. వీటినన్నిటిని ఇక్కడ క్రమపద్ధతిలో వివరించక

పోయినను వాటిలో కొన్నిటిని ఆయా సందర్భాలలో పేర్కోవడంతో పాఠకులు గమనించి తెలుసుకోవచ్చును. గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశము వార్షిక ఫలచక్రమును విచారణ చేసే క్రమంలో జన్మకుండలికి గల సంబంధము ముంథా అనే విషయములో తెలుసుకోవచ్చును. వార్షిక కుండలి అంటే జననకాలంలో సూర్యుడు ఏ స్థానములో ఉన్నాడో తిరిగి అదే స్థానానికి ఇష్ట సంవత్సరంలో అదే స్థానానికిరావడంగా చెప్పవచ్చును. తాజకపద్ధతిని అనుసరించి చంద్ర,బుధ, శుక్రులు స్త్రీ గ్రహములైతే రవి,కుజ,శని,గురులు పురుషగ్రహములు అవుతాయి. ఈ మతములో నపుంసక గ్రహములులేవు. స్త్రీ గ్రహములు రాత్రులందు బలము కలిగి ఉంటే పురుషగ్రహములు పగటికాలములో బలము కలిగి ఉంటాయి. తాజకం లోని మరొక ముఖ్యాంశము హర్షాస్థానము,ముంథ,హద్ద మరియు త్రైరాశ్యాధిపతులు. దీనికి తోడు నైసర్గిక శత్రు,మిత్రత్వములతోపాటు తత్కాలిక గ్రహమిత్రత్వ శత్రుత్వము లను పరిగణనలోకి తీసుకుంటారు. వర్షకుండలిలో వర్షాధిపతి ముఖ్యమైన పాత్ర వహిస్తాడు. ఆ సంవత్సరములోని ఫలితాలపై వర్షాధిపతి ప్రభావము ఎక్కువుగానే ఉంటుంది. ఈ వర్షాధిపతిని నిర్ణయించడానికి పంచవర్గీయ బలసాధన చేయవలసి ఉంటుంది.ఆయా గ్రహముల శుభాశుభత్వముల సాధనకై ద్వాదశ వర్గీయబలము అనే బలసాధనద్వారా నిర్ణయించవలసి ఉంటుంది.

దశాసాధనచేసే క్రమంలో పరాశర పద్ధతికంటే భిన్నమైన పద్ధతిలో దశా క్రమాన్ని సాధించవలసి ఉంటుంది. గ్రహముల పరస్పర దృష్టులను అనుసరించి -అంటే సన్నిహిత దృష్టి, పూర్ణ దృష్టి, వ్యతిరేక దృష్టుల ఆధారంగా యోగములను నిర్ణయించడం జరుగుతుంది. ఫలితసాధనలో భావములు ముఖ్యమైన పాత్ర వహించి నప్పటికి, సున్నితమైన స్థానములుగా చెప్పబడ్డ సహమముల అనే ప్రత్యేకమైన స్థానములు విశేషమైనవని చెప్పవచ్చును.

తరువాత అధ్యాయములలో వర్షకుండలి సాధనచేసే విధానము, జ్యోతిశ్శాస్త్ర మూల వివరాల జోలికి పోకుండా సాధించే విధానమును ఎటువంటి ఆక్షేపణలు లేకుండా గ్రహించడంతో, మిగిలిన శాస్త్ర విషయములను తెలుసుకోవాలనే ఆసక్తి కలవారు ఏ ప్రామాణిక గ్రంథమునైనా లేదా నా భారతీయ జ్యోతిష్య సర్వస్వము అనే రచనను పరిశీలించగలరు.

**7.ప్రామాణిక జాతకము**–తాజక పద్ధతిని సంపూర్ణగా వివరించే ఉద్దేశంతో మేము ప్రామాణిక జాతకముగా 8 ఆగష్టె 1912,గురువారము నాటి సూర్యోదయాది జననకాల ఘడియలు 33.52 కు లేదా గం.7-23-6(L.M.T)లకు $13^0$N, 5గం.10ని.20సెE, పై జన్మించిన పురుషునిది తీసుకోవడమైనది. వీరికి 24వ సంవత్సరమునకు వర్షచక్రసాధన చేయడం జరుగుతుంది.

## అధ్యాయం-2
# వర్షకుండలి నిర్మాణము చేసే విధానము

**8. వార్షిక లేదా పురోగామి జాతకము.** –ఆయా సంవత్సరానికి సంబంధించి ఖచ్చితమైన ఫలితములను కోరేవారు ఖగోళశాస్త్ర సూత్రములకు ఆధారంగా, ఫలిత జ్యోతిష్య శాస్త్రములో పేర్కొన విధంగా జాతకకుండలిని నిర్మాణము చేయవలసి ఉంటుంది. వార్షిక లేదా పురోగామి జాతకము(పాశ్చాత్యులను అనుసరించి నాక్షత్ర సౌర పద్ధతి)ను సాధరణ జాతకచక్రము నిర్మాణముచేసే విధంగానే తయారుచేయాలి. సంవత్సరప్రారంభమును వర్షారంభమని చెప్పబడి జాతకములో సూర్యుడు ఏ స్థితిలో ఉన్నాడో ఆయా సంవత్సరములలో అదే స్థానమునకు చేరే సమయంగా చెప్పవచ్చును.

దీనిని తయారు చేయడానికి సాంప్రదాయ భారతీయపద్ధతిని అంటే సూర్య సిద్ధాంతములో పేర్కొన్న విధానముతోపాటు (పద్ధతి అ) ఆధునిక పద్ధతిని (పద్ధతి 2) అనుసరించి గణనచేసే విధానమును వివరిస్తున్నాను. నా అభిప్రాయములో రెండవపద్ధతి అనుసరణీయ మైనదని భావిస్తున్నాను. ఆధునిక పద్ధతి కంటే ప్రాచీన గ్రంథములలో చెప్పిన సంవత్సర ప్రమాణము ఖచ్చితమైనదని భావించేవారు సాంప్ర దాయపద్ధతిని నిశ్శంకోచంగా పాటించవచ్చని తెలియచేస్తున్నాను.

**9. పద్ధతి అ–** కేశవదైవజ్ఞుని అనుసరించి సంవత్సర ప్రమాణము 365రో, 15ఘడియల, 31 వి.ఘ,30పరలని చెప్పబడింది. దీనిని ఈనాటి ఆంగ్లమానములో చెప్పుకుంటే 365రోజుల,6గం,12ని 36సెకన్లు. మన సౌలభ్యంకోసం దీనిని భారతీయమానంలో మార్పిడి చేసుకోవాలంటే 24నిమిషాలకాలం ఒకఘడియ, 60 విఘడియలు ఒక ఘడియ,60పరలు ఒకవిఘడియ లేదా 24సెకన్ల కాలం అవుతుంది. ఈ క్రింది పట్టికను అనుసరించి సంవత్సర ప్రారంభాన్ని తెలుసుకో వచ్చును. సంవత్సర ప్రమాణాన్ని 7చే భాగించగా శేషము సంవత్సర ధృవకం అవుతుంది.

365రో. 15ఘ. 31వి. ఘ. 30పరలు
--------------------- భాగఫలాన్ని విడచినపుడు
7

శేషము 1రో,15ఘ,31వి. ఘ,30పరలు సంవత్సర ధృవకము అవుతుంది. ఇక్కడనుండే సంవత్సర కుండలి గణితం ప్రారంభమవుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి 8–8–1912నాడు సూర్యోదయాది ఘ33–52వి॥లకు జన్మించినాడనుకుంటే వీరికి రెండవ సంవత్సరము 1913 ఆగష్టులో, జననకాలంనాటి సూర్యోదయాది వార ఘడియలకు సంవత్సర ధృవకం కలిపితే రెండవ సంవత్సరమునాటి వర్ష ప్రారంభ సమయం అవుతుంది. ఇక వారసంఖ్యలను పరిశీలిస్తే ఆదివారం–1, సోమవారం–2,మంగళవారం–3,బుధవారం–4,గురువారం–5,శుక్రవారం–6, శనివారం–7 అవుతాయి. ఆధునిక గంటల నిమిషాలను ఘడియలలో మార్చడానికి సూర్యోదయాది ఇష్ట సమయాన్ని 2 $^{1}/2$చే గుణిస్తే ఇష్టకాలానికి జననకాల ఘడియలు

అవుతాయి. ప్రామాణిక జాతకంలో పుట్టినరోజునాటి సూర్యోదయం 5-50-6లకు అయ్యింది. పుట్టిన సమయము రాత్రి.గం.లు7-23. ఈ రెండికి మధ్య తేడాను 2 $^{1}/2$చే గుణిస్తే 13గం.32ని.54సె $2^{1}/2$ ఘ.33.52అవుతుంది.

**10. తాజక పద్ధతిలో వివిధ సంవత్సరాలకు చెప్పబడిన ధృవకములు-**

| వయస్సు | దినము | ఘడియలు | విఘ.లు | పరలు |
|---|---|---|---|---|
| 1 | 1 | 15 | 31 | 30 |
| 2 | 2 | 31 | 3 | 0 |
| 3 | 3 | 46 | 34 | 30 |
| 4 | 5 | 2 | 6 | 0 |
| 5 | 6 | 17 | 37 | 30 |
| 6 | 0 | 33 | 9 | 0 |
| 7 | 1 | 48 | 40 | 30 |
| 8 | 3 | 4 | 12 | 0 |
| 9 | 4 | 19 | 43 | 30 |
| 10 | 5 | 35 | 15 | 0 |
| 20 | 4 | 10 | 30 | 0 |
| 30 | 2 | 45 | 45 | 0 |
| 40 | 1 | 21 | 0 | 0 |
| 50 | 6 | 56 | 15 | 0 |
| 60 | 5 | 31 | 30 | 0 |
| 70 | 4 | 6 | 45 | 0 |
| 80 | 2 | 42 | 0 | 0 |
| 90 | 1 | 17 | 15 | 0 |

**11.పురోగామి జాతకము ప్రారంభమయ్యే రోజు మరియు సమయం**

పై పట్టికలో మొదటి వరుస వయస్సును సూచిస్తుంది. వయస్సు రెండంకెలు దాటినపుడు ఆ వయస్సుకు సంబంధించిన సంఖ్యను కలుపుకుని జననకాల వారాది ఘడియలకు కలిపితే ఇష్ట సంవత్సరంలో ప్రారంభ వారాది ఘడియలు అవుతాయి. ఆ సంవత్సరానికి రవి ఆ సమయానికి జన్మ జాతకములోని స్థితికి చేరుకుంటాడని చెప్పవచ్చును.

**ఉదాహరణ 1-**ప్రామాణిక జాతకానికి 24వ సంవత్సరము ప్రారంభమయ్యే వార సమయమును పద్ధతి 1 ప్రకారము సాధించుము.

| గడచిన సంవత్సరములు 23 | దిన | ఘ | వి.ఘ | పరలు |
|---|---|---|---|---|
| 20కు | 4 | 10 | 30 | 0 |
| 3కు | 3 | 46 | 34 | 30 |

| | | | | |
|---|---|---|---|---|
| 23కు | 0 | 57 | 4 | 30 |
| దీనికి జననకాల వారాది ఘడియలు చేర్చగా | 5 | 33 | 56 | 30 |
| వీటిని కూడితే | 6 | 30 | 56 | 30 |

24వ సంవత్సరము 6 అనగా శుక్రవారము అయింది. ఇది 8 అగష్ట్ అయింది. ఇది 9 ఆగష్ట్ 1935 నాడు సూర్యోదయాది 30ఘ.56ఘ.30పరలకు అనగా 6గం.12ని.49సెకన్లు(స్థానిక సమయం)లేదా 6గం.32ని. 33 సెకన్లు(ఐ.యస్.టి) అవుతుంది.

**12.పద్ధతి .ఆ–**ఈ పద్ధతిలో పురోగామి జాతకమును ఆధునిక పద్ధతిలో అంటే నాక్షత్ర సౌర పద్ధతిని అనుసరించి గణించబడుతుంది. ఆధునిక పద్ధతిని అనుసరించి నాక్షత్ర సంవత్సరము ప్రమాణము 365.256374 రోజులు లేదా సుమారుగా 365గం.6గం,9ని,12సె ప్రమాణము కలిగి భారతీయ పద్ధతికి 8.5 వి.ఘడియలు లేదా 3ని.24సెకన్ల తేడా ఉంటుంది. 30 సంవత్సరములనుండి అనేక పురోగామి జాతకములు పరిశీలించిన అనుభవంతో ఆధునిక నాక్షత్ర కాలం అనుసరించి సరియైన ఫలితములు వస్తున్నట్లు గమనించడం జరిగింది. జ్యోతిష్య విద్యార్థుల ఉపయోగార్థం రెండవ పద్ధతిని అనుసరించి వివిధ సంవత్సరములలో పురోగామి జాతకము ప్రారంభమయ్యే సమాయన్ని పరిశీలించండి.

**13. ఆధునిక పద్ధతిలో వివిధ సంవత్సరాలకు చెప్పబడిన ధృవకములు–**

| వయస్సు | దినము | ఘడియలు | విఘ.లు | పరలు |
|---|---|---|---|---|
| 1 | 1 | 6 | 9 | 12 |
| 2 | 2 | 12 | 18 | 18 |
| 3 | 3 | 18 | 27 | 30 |
| 4 | 5 | 0 | 36 | 36 |
| 5 | 6 | 6 | 45 | 48 |
| 6 | 0 | 12 | 55 | 0 |
| 7 | 1 | 19 | 4 | 6 |
| 8 | 3 | 1 | 13 | 18 |
| 9 | 4 | 7 | 22 | 30 |
| 10 | 5 | 13 | 31 | 36 |
| 20 | 4 | 3 | 3 | 12 |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Purogami+Jatakam+Varshaphalam**

* * *